1

# శరీరము, ప్రాణము, మరియు ఆత్మ

నరులమైన మనం జంతువులకంటె భిన్నమైనవారం ఎందుకంటె – మనం గతాన్ని గూర్చి ఆలోచించగలం, దానిని ప్రస్తుతానికిని, భవిష్యత్తుకును సమన్వయపరచగలం, మరియు మరణానంతరపు జీవితాన్ని గూర్చి యోచించగలం. లభ్యమైన సమాచారాన్ని జతచేసి, ఈ జీవితానికి ఒక ఉద్దేశముందని, ఈ జీవితానంతరం ఒక విధమైన ఉనికి మనకొరకు వేచియుందని మనం ఊహించగలం.

## మన స్వాస్థ్యము

పాపం ద్వారా మరణం లోకంలోనికి వచ్చింది (ఆది. 3:17–19; రోమా 5:12; 1 కొరింథీ. 15:22). అపవాది అబద్ధాన్ని శాశ్వతమగునట్లు చేసిన సర్పము మాట వినినందున దేవుడు ఆదాము హవ్వలకు యిచ్చిన శిక్ష అది (యోహాను 8:44), "నీవు నిశ్చయముగా చచ్చెదవు" (ఆది. 3:4). వారు పాపము చేసిన తోడనే ఆత్మ సంబంధముగా వారు చచ్చారు (రోమా 6:23; 1 తిమోతి 5:6; యాకోబు 1:15). మరియు జీవవృక్షమును వారికి దూరం చేసినందున భౌతికంగా వారు చావనారంభించారు (ఆది. 3:22, 23). "నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని" దేవుడు ఆదాముకు తెలియజేశాడు (ఆది. 3:19).

"నిశ్చయముగా చచ్చెదవు" అన్న దేవుని మాట ఆదాము హవ్వలకు మాత్రమే గాక వారి సంతతివారికందరికిని సంప్రాప్తమయ్యింది (ఆది. 2:17). "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడియున్నదని" మనం (హెబ్రీ. 9:27) చదివినా, ఈ సత్యాన్ని తెలిసికొనడానికి దైవికమైన మూలంనుండి ప్రత్యక్షత అవసరముండదు. మొదటి మరణ సమయమునుండి (హేబెలు మరణం; ఆది. 4:8) నేటివరకు, మరణము అందరి అంతమన్నట్టు ఎదురు చూడబడింది. దీనికి మినహాయింపు హనోకు (ఆది. 5:24; హెబ్రీ. 11:5), ఏలీయాలు (2 రాజులు 2:11) మాత్రమే, వారు నేరుగా కొనిపోబడ్డారు.

మనం కుతూహలం గల జీవులమైయున్నందున "మనం మరణించినప్పుడు ఏమి జరుగుతుంది? అని అడగడం సహజమే. భౌతికంగా చనిపోయిన తరువాత బ్రదికి యుండేది మన నిర్మాణంలో ఏదైనా ఉందా? మరణానంతరం మనం ఎలా ఉండబోతాం? మనం మరొక పరిధిలోనికి, మరణద్వారం దాటి మరొక ఉనికిలోనికి ప్రవేశిస్తామా? అలాగైతే, ఆ ఉనికి ఎట్టిదైయుంటుంది?"

## మన మర్త్యత్వము

అమరత్వము కలిగియున్న తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మ

దేవునికి భిన్నంగా (1 తిమోతి 6:15, 16; 1:17 కూడా చూడు) – మనం మర్త్యులమని బైబిలు బోధిస్తుంది. *thnetos* అనే గ్రీకు పదంచే మన మర్త్యత్వాన్ని సూచించే ఈ క్రింది లేఖన భాగాలను గమనించు: (1) “చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి” (రోమా 6:12); (2) క్రీస్తు “మీ మృత దేహములకు జీవమునిచ్చును” (రోమా 8:11); (3) “మర్త్యమైన ఈ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసియున్నది” (1 కొరింథీ. 15:53); (4) “ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు” (1 కొరింథీ. 15:54); (5) “మా మర్త్య శరీరమందు” (2 కొరింథీ. 4:11); (6) “మర్త్యమైనది జీవముచేత మ్రింగివేయబడునట్లు” (2 కొరింథీ. 5:4). మర్త్యమని ఈ లేఖన భాగాల్లో కన్పించేది శరీరం మాత్రమే. 1 కొరింథీ. 15:53, 54లో నేరుగా అది ప్రస్తావింపబడక పోయినా, “మర్త్యమైనదని” చెప్పబడింది కేవలం “క్షయమైన” శరీరాన్ని సూచించినదేనని సందర్భం వలన విదితమౌతుంది. అంతకు ముందు, “శరీరము క్షయమైనదిగా ఎత్తబడి అక్షయ మైనదిగా లేపబడును” అని (1 కొరింథీ. 15:42బి), “ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మసంబంధ శరీరముగా లేపబడును” అని (1 కొరింథీ.15:44ఎ)లో ఉంది.

మన పునరుత్థాన దేహములు అమరత్వము గలవైయుంటాయి (1 కొరింథీ. 15:53, 54) అంటే వాటి ప్రస్తుతపు స్థితిలో మర్త్యమైయుంటాయి. గాని మన ప్రస్తుత దేహంలో మర్త్యమని బైబిలు తెలిపేది, మన అంతరంగ పురుషునికి సంబంధించి కాదు గాని దేహమునకే సంబంధించింది.

## మన నిర్మాణం

మనము నిర్మింపబడిన రీతిని గూర్చిన మన తత్వం, మరణమందు ఏమి జరుగుతుందనే మన తీర్మానం మీద తన ప్రభావాన్ని కనుపరచుతుంది. మనమంతా కేవలం మన శరీరములే అని మనం నమ్మినట్టయితే, మరణమే, లేక మరణ సమయమే – మన ఉనికికి అంతమైయుంటుందని మనం నమ్ముతాం. మరోవైపు, మన నిర్మాణంలో శరీరం కేవలం ఒక భాగం మాత్రమేయని నమ్మినప్పుడు, మన శరీరములు మృతి చెందిన తరువాత ఏదోయొక రూపంలో ఉనికి కలిగియుంటామని నమ్ముతాం.

మనమున్న తీరులో దేవుడు మనలను నిర్మించాడు: “దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను” (ఆది. 1:27). మనం కేవలం శరీరులమై యుండి, మన శరీరములు దేవుని పోలినవిగా చేయబడియుండినట్టయితే, ఒక విధంగా భౌతికరూపులో దేవుని చూచియుండేవారమే. ఇది అలాగైయుండినట్టయితే, దేవుడు స్త్రీగా ఉంటాడా లేక పురుషుడుగా ఉంటాడా? ఆత్మయైయున్న దేవునికి (యోహాను 4:24), నోరు, పండ్లు, కడుపు, కాళ్లు, మరియు ఈ గ్రహం పై నివసించడానికి గాను మనకున్న అదే భౌతిక దేహం దేవునికి ఉందంటారా?

ఈ దేహాన్ని గూర్చి పౌలు యిలా రాశాడు: “మనము మంటినుండి పుట్టినవాని పోలికను ధరించిన ప్రకారము పరలోక సంబంధి పోలికయు ధరింతుము” (1 కొరింథీ. 15:49). నేడు మన దేహాలు భూసంబంధియైన వాని పోలికను ధరించినవైనా, తరువాత మనము పరలోక

సంబంధి పోలికను మనం లేపబడినప్పుడు ధరింతుము. దేవుడు తన స్వరూపమందు నరుని చేసినప్పుడు తన స్వరూపమందు చేయబడింది శరీరం కాదు. లేకున్నట్టయితే, మనం యిప్పటికే పరలోక సంబంధి పోలికను ధరించుకొని యుండే వారమే. అయితే దేవుడు ఆత్మ గనుక, నరుని ఆత్మయే దేవుని పోలికగలదైయుంటుంది. ఇందునుబట్టి తన సృష్టికర్తయొక్క రూపుగల భాగం ప్రతి వ్యక్తియందున్నదని యిది తెలుపుతుంది.

మనము ఆత్మయు, ప్రాణమును, శరీరమునై యున్నామని పౌలు మనలను వర్ణిస్తున్నాడు (1 థెస్స. 5:23). దేవుని వాక్యము ప్రాణాత్మలను కీళ్లను మూలుగులను విభజించగలదు (హెబ్రీ. 4:12). అవి విభజింపబడేవైతే, అవి ఒక్కటే అయ్యుండే అవకాశం లేదు.

ఈ హేతువునుబట్టి, మనము, "trichotomous," మూడు భాగములుగా నిర్మింపబడియున్నామని తీర్మానించాలి. తండ్రియు, కుమారుడును, పరిశుద్ధాత్మయు (మత్తయి 28:19) ఒక్క దేవుడుగా ఎలా ఉన్నారో (యోహాను 10:30), శరీరము, ప్రాణము, ఆత్మ అనే – మూడుటితో ఒక్క వ్యక్తిగా, రూపొందించబడ్డాడు [పోలిక రచయిత అభిప్రాయం].

ప్రాణాత్మల మధ్య భేదాన్ని చూడడం కొన్నిసార్లు మనకు కష్టంగా ఉండవచ్చు, అయినా, వ్యత్యాసం లేదని దాని అర్థం కాదు, మన శరీరంలో ఆత్మ ఉండదని, మనిషి అంతా శరీరమూ "ప్రాణమే"నని – కొందరు అభిప్రాయపడ్డారు.

"Soul" అనే పదం జీవితం, లేక జీవిస్తున్న అనే పదాలను సూచిస్తున్నది కనుక ఇందులో కొంత తికమక కలిగింది. జీవిస్తున్న అన్న పదం జీవులను ("జీవ ప్రాణులు"; ఆది. 1:20, 21, 24), మనిషి, ("జీవి"; ఆది. 2:7), లోపలి వ్యక్తి ("నా ఆత్మ," "ఆమె ఆత్మ," "నీ ఆత్మ," "అతని ఆత్మ" అని పేర్కొంటారు; ఆది. 27:4; 35:18; లేవీ. 16:29; లూకా 12:20; న్యాయాధి. 16:16). మరొక సమస్య పుట్టుకొస్తుంది, అదేమిటంటే "స్పిరిట్" అన్నదానికి కనబడని శక్తి, వాయువు లేక గాలి అని అనవచ్చు.




మూడు భాగాల మానవ నిర్మాణం

**శరీరము**

శరీరమనేది మన నిర్మాణంలో మర్త్య భాగమైయుంది. "చావునకు లోనైన మీ శరీరమందు" (రోమా 6:12), "మర్త్యశరీరమందు" (2 కొరింథీ. 4:11), "బాహ్య పురుషుడు" (2 కొరింథీ. 4:16), "భూమిమీద మన గుడారము" (2 కొరింథీ. 5:1).

మన దేహాలు మనం నివసించే భూసంబంధమైన గుడారాలు (లేక యిండ్లు). వాటిద్వారా భౌతికమైన మన ఉనికిని కలిగియున్నాం.

**ప్రాణము**

*Nephesh* అనే హెబ్రీ పదం మరియు *psuche* అనే గ్రీకు పదం "ప్రాణము" అని తర్జుమా చేయబడింది వివిధములైన అర్థాలు కలిగియుంది. సందర్భం మాత్రమే అది ఎలా తర్జుమా చేయాలో నిర్ణయిస్తుంది. *Nephesh* అనే హెబ్రీ పదాన్ని KJV 29 విధాలుగా తర్జుమా చేసింది. *Nephesh*కు సమానమైన psuche అనే గ్రీకు పదాన్ని కూడ KJV అనేక విధాలుగా తర్జుమా చేసింది.

"Soul" అనే పదం సంపూర్ణ వ్యక్తికి (1 పేతురు 3:20) ఉపయోగించబడింది. అదే పదం ప్రాణమును సూచించును (మత్తయి 2:20; 6:25). మత్తయి 10:28 కొన్నిసార్లు అంతరంగ పురుషుని, దాని ఆత్మ చర్యలను తెలుపుట ఉపయోగించబడింది. దాని భావాలు (మార్కు 14:34; యోహాను 12:27), అలోచన (లూకా 12:19), అరాధన (లూకా 1:46). దేవుడు తన ఆత్మను సూచించుటకు యిదే పదం వాడబడింది (మత్తయి 12:18; హెబ్రీ. 10:38).

**ఆత్మ**

*Ruach* అనే హెబ్రీ పదము, *pneuma* అనే గ్రీకు పదము తరుచుగా "ఆత్మ" – భౌతికము కాని వ్యక్తికి (ఆది. 8:1; యోహాను 3:8) ఊపిరిని (ఆది. 6:17), ఆత్మ జీవులను (జెకర్యా 6:5; యోహాను 4:24; హెబ్రీ. 1:14), అంతరంగ స్వభావాన్ని (నిర్గమ. 28:3; 1 కొరింథీ. 4:21), మానవ ఆత్మలను (ఆది. 45:27; 1 కొరింథీ. 2:11) సూచిస్తున్నాయి.

ఆత్మ ప్రాణమునకు భిన్నమైనది. "ఆత్మ" అంతరంగ పురుషుని సూచిస్తూ, బాహ్య పురుషునికి వేరైయుంది (2 కొరింథీ. 4:16). ఆత్మ మానవ దేహానికి సంపూర్ణముగా వేరైనది. దేవుని భౌతికము కాని నిర్మాణము వంటిది (యోహాను 4:24) మనం జన్మించినప్పుడు అది దేవునిచే మనకు అనుగ్రహింపబడింది (ప్రసంగి 12:7; జెకర్యా 12:1; హెబ్రీ. 12:9).

మన దేహములు భౌతికమైనవి; భూసంబంధమైన స్థితిలో అవి జంతు తుల్యమైనవై మన గుర్తింపుకు ఆధారమైయుంటాయి. "ప్రాణము" అనేది దేహాన్ని సజీవంగా నిలిపేది: "నీవు," "నేను" అనే భావాన్ని సాధారణంగా కలిగిస్తుంది. మనం శరీరధారులమైయున్న కాలంలో మన దేహాలు మన భూసంబంధమైన గుడారములైయుంటాయి. ప్రతి ప్రాణికి

భూమీమీద దేహముంటుంది. ఆత్మ అంటే అదృశ్యమైనది, భౌతికముకాని, మానవ నిర్మాణంలోని భాగంగా యిది దేవుని స్వరూపమైయుంటుంది. మనం కేవలం దేహాన్ని మాత్రమే సూచిస్తున్నట్టయితే, ప్రాణాన్ని గూర్చి గాని ఆత్మను గూర్చి గాని మనం మాట్లాడడం లేదని అర్థం. మనం ఆత్మను గూర్చి మాట్లాడితే, మనం దేహాన్ని గూర్చి మాట్లాడడం లేదు. మనం ప్రాణాన్ని గూర్చి మాట్లాడినట్టయితే, సంపూర్ణంగా "నీవు" లేక "నేను" భావంతో మాట్లాడవచ్చు. ఆత్మ అంతరంగ పురుషుని సూచిస్తుంది (2 కొరింథీ. 4:16). ప్రతి వ్యక్తికి శరీరమున్న మాట వాస్తవమైనా, మనం మాత్రం కేవలం శరీరులము కాము. మనలో ప్రతివానికి ప్రాణముంది. మనం ప్రాణంకంటె మించిన వారం. మనకు ఆత్మ ఉంది, అంటే భౌతికమైన శరీరాల్లో శాశ్వతంగా ఉండే ఆత్మలున్నాయి.

## ముగింపు

మానవ నిర్మాణంలో మూడు భాగాలున్నాయి: శరీరము, ప్రాణము, ఆత్మ – లు అనేవి. ఇందు మూలంగా, శరీర మరణం ఆత్మ మరణమైయుండదు. మరణమందు భౌతికమైన మన కార్యకలాపాలు అంతరించి పోతాయి. అప్పుడు ప్రాణాత్మలు దేహమునకు వెలుపల ఉనికి కలిగియుంటాయి.

KJVలో NEPHESH, PSUCHE అనే మాటలకు పలు తర్జుమాలు

| ఆది భాష | తర్జుమా | వచ్చిన సందర్భాలు | ఉదాహరణ |
|---|---|---|---|
| 1. *nephesh* (హెబ్రీ) | "soul" | 428 | ఆది. 2:7 |
| | "life" | 116 | ఆది. 9:4 |
| | "mind" | 15 | ఆది. 23:8 |
| | "heart" | 15 | నిర్గమ. 23:9 |
| | "person" | 30 | ఆది. 14:21 |
| | "self" | 19 | లేవీ. 11:43 |
| | "creature" | 9 | ఆది. 1:21 |
| | "body" | 7 | లేవీ. 21:11 |
| | "desire" | 5 | ప్రసంగి 6:9 |
| | "pleasure" | 4 | ద్వితీయో. 23:24 |
| | "will" | 4 | కీర్తన 27:12 |
| | "lust" | 2 | నిర్గమ. 15:9 |
| 2. *psuche* (గ్రీకు) | "soul" | 58 | మత్తయి 10:28 |
| | "life" | 40 | మత్తయి 2:20 |
| | "mind" | 3 | అపొ. 14:2 |
| | "heart" | 1 | ఎఫెసీ. 6:6 |